# MASTER C.V.V.

**B.R.T.R. Yoga Samacharam No. 3-07**

Editor : **P.S.R. Sarma**
Associate Editors :
**R. Krishna Murthy, J. Narayana Murthy**

## CONTENTS

ప్రశ్న–పరిప్రశ్న–పరిపూర్ణ అవగాహన ....................... 3

యోగ విషయము (ఉపన్యాసము)............................ 7

మన్నవ హనుమంతరావు గారి యోగానుభూతులు ....... 16

చిత్రలేఖనము ................................................ 21

Practice ............................................................24

Appeal .............................................................27

List of Regular Subscribers ...............................30

యోగ సమావేశములు ...................................... 31



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 1

## EDITORIAL

The website "www.yogam.org" was opened by our yoga friend Sri G.V.S.Reddy garu in U.K. We thank him for the service he has done to our yoga line. We herewith announce that our Yoga journal occupies place in that web every month. Our sadhaka friends can utilise that opportunity. We also propose to keep Masters Diaries of his own hand-writing, in this website in near future.

మన యోగ మిత్రులు ప్రస్తుతము లండన్‌లో నున్న శ్రీ జి.వి.ఎస్.రెడ్డి ఏర్పాటు చేసిన వెబ్‌సైట్ "www.yogam.org" లో 2007 సంవత్సరము నుండి మన యోగ జర్నలు చూడవచ్చును. వెబ్‌సైట్ ఏర్పాటు చేసిన శ్రీ రెడ్డి గారికి కృతజ్ఞతలు. ముందు ముందు అవకాశమునసుసరించి మాస్టర్‌గారి స్వహస్త లిఖిత డైరీలను కూడా వెబ్‌సైట్‌లో చూడవచ్చును.

– ఎడిటరు

# ప్రశ్న - పరిప్రశ్న - పరిపూర్ణ అవగాహన

**శరీరమునకు మనస్సు ఆధారమా? మనస్సుకు శరీరము ఆధారమా?**

పై ప్రశ్నలో మనకు రెండు మాటలు కనబడుచున్నవి. 1) మనస్సు 2) శరీరము. మనము ఈ రెండు పదములను విశ్లేషణ చేసిన గాని పై ప్రశ్నకు సమాధానము దొరకదు. సాధారణ జ్ఞానమునకు తెలిసినంతవరకు శరీరము నశించిన దానితోపాటు మనస్సు కూడా నశిస్తుంది. ఈ రెంటిని జడములనియే అంటారు. కనులు తెరుచుకొని ఉన్నా, కంటికి ఎదురుగుండా ఉన్నా, రెంటి మధ్యా అంధకారము లేకున్నా ఆ వస్తువు మనకు కనపడుటకు మనస్సు దానిపై లగ్నమై ఉండవలయును. మనస్సు లగ్నము కానిచో ఆ వస్తువు మన అవగాహనకు రాదు. మనస్సు లగ్నమయి ఉన్నను పైన చెప్పిన అన్ని పరిస్థితులు ఉండి శరీరములోని ఇంద్రియ ఉపకరణము లోపించినను అది కనపడదు. ఏదేని ఒక విషయమును గ్రహించ వలెనన్న మనస్సు ప్రవహించుటకు ఒక జ్ఞాన ఇంద్రియము అవసరము. మనస్సుకు జ్ఞానేంద్రియములు ఎట్లా ఏర్పడునో మనము గ్రహించాలి. వీటికి మూలము ఆత్మ తత్వము. ఆదత్మ, ఆత్మబుద్ధి మానస అనే మూడు లక్షణములతో తన తనమును వ్యాపింప చేసుకొనుచున్నది. ఆత్మకు జ్వాలలుగా గల ఆవరణ ఆ తరువాత వెలుగులుగా గల ఆవరణ కలదు. దీనికి auto-biographic, authentic, authority స్వయం సహజ జీవ యదార్ధ అధికారతత్వము గల ఒక రకముగా ఆదితత్వము అనగల ఆత్మతత్వము (పరిపూర్ణ ప్రామాణికము కాకపోయినను) విడుదల చేయు జ్వాలలు వెలుగులు ప్రస్తుత అశాశ్విత దేహనిర్మాణమునకు మూలకారణము. దీని ఆవరణలనే బుద్ధి మానసలు అని అంటారు.



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 2

ఆత్మతో కూడిన బుద్ధి మానసలను ట్రిపుల్ అంటారు. దేహ నిర్మాణమునకు ఈమూటి ప్రమేయము అవసరము.

పైన చెప్పిన స్వయం స్వహజ జీవ అధికార తత్వము ప్రపంచ స్థితులలో cosmic field తన చుట్టూ తాను తిరుగుట వలన dynamical electric చల విద్యుత్, organic electric సేంద్రీయ విద్యుత్, positive-negative electric ధన - ఋణ విద్యుత్, స్థిర విద్యుత్ వీటిని ప్రసరింపచేయగల ప్రదేశము అయిన electricity ఏర్పడి తన చుట్టూగల ఆవరణను అందుగల air లను electric గా మార్పుచేసి తన జ్వాల వెలుగులకు ఒక ఆవరణను ఏర్పాటు చేసుకొనినది. దీనినే gaseous form అంటారు. ఈ electric ఆవరణలో తన కిరణములను ప్రసరించుట వలన అవి వక్రీకరణ చెంది తమకు గల round about on force మన system లో శాఖ కేంద్రములగా గల మన system MPN to Physical వరకు గల levels గా ఏర్పరచుకొనినది. ఈ శాఖా మూలములో కడగట్టుది, తక్కువ ప్రమాణము గలది అయిన Red Color or Red Force తో గల స్థూల స్థితి కేంద్రము ఏర్పడినది. అది ఆత్మ కిరణ వక్రీకరణ చెందిన ఆత్మ తన అతితక్కువ ప్రమాణము గల స్వయం సహజ జీవ యదార్ధ అధికార తత్వముతో తన చుట్టూగల electric ఆవరణ (కుండలిని) అనే దానిని ఏర్పరచుకొనినది. బంధనము ఏర్పడుట, దాని నుండి తన జీవతత్వ వెలుగులను బయటకు ప్రసరింపచేయవలెననెడి సహజ తత్వముతో తన ఆవరణలో గల తన, ప్రపంచ air ల మిశ్రమములను పైన చెప్పిన వివిధ రకముల విద్యుత్ లక్షణములను ఉపయోగించి తన electric ఆవరణ నుండి తన తనముతో బయటకు రావలెననే సంకల్పము

వలన ఆ air లను కుండలిని బయటకు నెట్టివేయుట అనే ప్రక్రియలో కుండలిని మీద పూతలు పూతలుగా ఏర్పడిన వివిధ permutation పరస్పర మార్పు చెందగల combination ల స్థిరీకరణ సమూహమే దేహము. అందలి అవయవములు అన్నీ తమ తమ విధుల ననుసరించి గ్రాహ్యస్థితులుగా పని చేయుచున్నవి. వీటినే ఇంద్రియములు అంటారు. ఈ ఇంద్రియములలో అంతర్గతముగా నిబిడీకృతమై ఉన్నదే ఇంద్రిత శుక్ర ఇంద్రియములలో ఉన్న బీజపదార్థము (biographic nature) ఇంద్రియముల ద్వారా తనదైన గ్రహింపు స్వభావము గలదే మనస్సు. ఇదే ఆత్మ వెలుగు. ఈ ఆత్మ వెలుగు లేక మనస్సు తనలోని electric లేక జీవతత్వమును పూతలుగా కుండలినీ మీద కలిగి ఇంద్రియముల ద్వారా కుండలినీకి బాహ్యముగా ప్రసరించి, బాహ్య వస్తువులపై కేంద్రీకరించబడి మరల తనలోనికి, తనకు గల electric పూతల వలన తన మూలము అయిన కుండలినీ లోపలకు అయస్కాంతీకరించబడి తనదైన బుద్ధిక్ (జ్ఞాన స్థితికి) ఒక epithelial jaggary గా ఒక స్మృతిని ఏర్పరచుట మన system లోని మనస్సు చేయు క్రియ.

Pysical (స్థూలము) అనగా మన పూర్తి నిర్మాణ స్థితి అయిన M.P.N. నుండి physical వరకు గల శాఖలలో స్థూలశాఖకు గల ఉపశాఖలు అయిన M.P.N. నుండి physical వరకు గల వాటిలో physical ఉపశాఖ electric కు ఏర్పడిన పూతల సమూహ స్థితి. ఈ physical ఉపశాఖ electric (కుండలిని) దాని శాఖ మూలము అయిన physical system యొక్క ఆత్మ (stability తనకు గల electric, అయస్కాంతీకరణ శక్తితో లోనికి గ్రహించుట లేక ముడుచుకొనుట వలన physical system లోని అవయవములు



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 3

అయిన ఇంద్రియ సమూహములోని ఇంద్రిత శుక్ర (electric) ఆవర్ణలోనికి గ్రహించబడును. అందువలన physical system లోని మానస లేక వెలుగులు అవయవముల నుండి బయటకు ప్రసరించలేవు. దీనినే మనము physical collapse లేక మరణము అంటాము. ఇక్కడ చెప్పిన process గతి, గమనము, క్రమపద్ధతిని బట్టి స్థూలము ఏర్పడుటకు అందు వివిధ అవయవములు ఏర్పడుటకు మూలము ఆత్మ యొక్క స్వయం సహజ జీవ యదార్థ అధికార తత్వము దాని వెలుగుల వ్యాపకము అనగా ఆత్మబుద్ధి మానసలో మానస వ్యాపకము, మానస యొక్క గ్రహింపు స్వభావము, ఆత్మ వెలుగులు తను ఏర్పరచిన అవయవముల నుండి ప్రసరించుతనము.

పైన చెప్పిన విషయములను అన్నింటిని అవగాహన, ఆలోచన చేసి స్థూల అవయవములు ఉపకరణములుగా మనస్సు గ్రహింపు స్వభావమునకు అవసరమని, మనస్సు స్థూల నిర్మాణమునకు అవసరమని తెలియుచున్నది. ఈ రెండింటికి వాటి మూలము అయిన ఆత్మ తనతనమును (with draw) వెనుకకు తీసుకొనక అందుంచుట అవసరమని తెలియుచున్నది.

సాధారణ పరిభాషలో మనస్సు అనే పదము పైన చెప్పిన విధముగా కాక ఇంక రెండు విధములుగా కూడా వాడుతారు.

1) Physical లో శారీరక అవయవముగా నిర్మితమైన మెదడు దాని దాని పనితనము.

2) పూర్తి system లోని స్థూల సూక్ష్మ మానసిక బుద్ధి levels లోని మానసిక లెవెల్.

మనము విశ్లేషణ చేసిన మానసికకు పైన పేర్కొన్న వాటికి చాలా బేధము కలదు. ఇవి రెండూ కూడా స్థూల శరీరముతో పాటు నశించును. ఇవి స్థూల శరీరముతో పాటు ఉత్పత్తి అగును. ఇవి రెండూ లేనప్పుడు gaseous form మాత్రమే ఉండును. ప్రతి స్థూల శరీరము పుట్టుకకు gaseous form నుండి ఒక వక్రీకరణ చెందవలసిన కిరణము అది ఆత్మ నుండి బయటకు వచ్చి వక్రీకరణ చెంది ఏడు మూలకేంద్రములుగల స్థైర్యం ఏర్పడును.

మన యోగము direct line గా చెప్పబడినది. అది ఆత్మ శాఖలు, శాఖా మూలముల ప్రమేయము లేకుండా వివిధ అవయవ ఉపకరణల అవసరము లేకుండా direct గా సరాసరి బాహ్యస్థితులను గ్రహించు స్వభావము కలిగి, new model joggeries ను ఏర్పరచుకొనగల స్థితిని ఏర్పరచుటకు మన యోగము ఒక పద్ధతిని ప్రవేశపెట్టినది. నూతన యోగ సిద్ధాంతము ప్రకారము దహించబడే దేహము దాని అవయవములు నూతన రూప నిర్మాణ క్రమములో అవసరము ఉండవు. దానికి all dimensional knowledge గల ఆవరణ ఉంటుంది.

## యోగ విషయము

(ఉపన్యాసము)

**– వేటూరి ప్రభాకరశాస్త్రి**

(1947 ఆగస్టు 3వ తేదీ సాయంకాలము ప్రార్థనాంతరము యోగమిత్ర గోష్ఠిలో గురుదేవు లొసగిన ఉపన్యాసమిది. ఈ ఉపన్యాస పాఠమును లిఖించి నకళ్లు తీసి యోగమిత్రులు మరికొందరికి పంపిన వారు శ్రీశాస్త్రి గారి శిష్యులు ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారు.



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 4

తామందుకొన్న ఈ ఉపన్యాస పాఠమును దయతో మాకు పంపిన వారు శ్రీ కొత్త వేంకటేశ్వరరావు గారు. ఇట్టి ఉపన్యాసములు మరికొన్నింటిని, 1939-50ల నడుమ గురుదేవులు వారికి వ్రాసిన లేఖలను ఏబదింటికి పైగా వారు మాకు పంపినారు. అందుకు వారికి మా కృతజ్ఞతలు – సం॥)

నేనిక్కడ నుంచి మదరాసుకు వెళ్లక పూర్వము విశాఖ, బాపట్లలకు వ్రాసిన ఉత్తరముల ప్రకారము మద్రాసులో మాతృశ్రీ వారిని చూస్తానని అనుకొన్నాను. నేను 30వ తేదీకి మదరాసు చేరినాను. అంతకు పూర్వమే వారు ఒకనాడు మాత్రమే 28వ తేది మదరాసులో నుండి కుంభకోణము వెళ్ళినారట. వారు 27 సాయంకాలానికి నారాయణయ్యర్ వగైరాల అనారోగ్యముచే అక్కడ ఉండడము కష్టముగా తోచి మరురోజు పి.యన్.గారింటికి వెళ్ళి అక్కడ ఆయన మాట్లాడలేని స్థితిలో (నాలుక తడబడి) ఉండడం చేత అంతా అశాంతిగా ఉన్నది. నాకేమి బాగాలేదు. కావున కుంభకోణమునకే వెళ్లిపోవుచున్నానని నాడే కుంభకోణం వెళ్లినారట.

మదరాసు వెళ్లక పూర్వము మాస్టరుగారి పుట్టిన రోజుకు కుంభకోణం వెళ్ళి మాతృశ్రీ గారిని చూచి వస్తానని నేనక్కడ అన్నాను. నేననుకొన్నది చాంద్రమాన దృష్టితో, సౌరమానము చేత నేడే పుట్టినరోజు. ఈ విషయం తర్వాత చెప్పుదును.

మదరాసు ప్రయాణం ఈతూరి సాగినంత సౌకర్యంగా ఇదివరకెప్పుడూ సాగలేదు నాకు. వెళ్లిన తరువాత యింత ఉత్సాహంగా ఎప్పుడూ ఉన్నదీ లేదు. అక్కడ జరిగిన సందర్భములన్నీ శ్రీ ముని కృష్ణయ్యగారు, సీసా[1] చెప్పగలరు. ఏదో సందర్భం ముఖ్యమైనది మొన్న సాయంత్రము ప్రార్థనానంతరము మాట్లాడుతూ

ఉంటే ఈ విషయం వెల్లడించడానికి యిది సమయం కాదు సుమా అని అడ్డు కలగగా ఆపివేసి తర్వాత చెప్పుదునంటిని.

నిన్న సాయంకాలము పి.యన్. గారింటికి వెళ్లినాను. ఏ విషయమునైతే మొన్న సాయంకాలం నిలిపితినో అదే విషయము శ్రీ నరసింహముగారితో మాట్లాడడంలోనూ వచ్చినది. చాలా వింత అనిపించింది. ఇంకా చిత్రవేమిటంటే అప్పుడు నేనేమి మాట్లాడదలచుకొన్నానో అదే విషయం యిక్కడ (తిరుపతిలో) ఉన్నవారికి కొందరకు అక్కడనే (మద్రాసులో) ఉన్నవారికి కొందరకు కనిపించినది. అవిట్టం నేడన్న సంగతి పి.ఎన్. గారింటిలో తెలిసింది. ఈనాడు ఉదయం ప్రాక్టీసు ఇక్కడ మిత్రులతో జరుపుకోవడం నాకు సంఘటిల్లినది.

ఇక్కడకు వచ్చిన తర్వాత ఆఫీసు గొడవలలో ఈ విషయమంతా మరచినాను. నాలుగు గంటలన్నర అయిన తర్వాత ఇంట్లో నాకు చాలా గందరగోళంగా ఉంది. ఇక్కడికొచ్చి కూర్చున్నాను చాలా చికాకు, దుఃఖం కలిగింది. మధ్యాహ్నము నుండీ నా శరీరము పరశవముగానే ఉంది.

1) సీ.సా. - ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారు

2) అవిట్టం - శ్రావణ పూర్ణిమ

ఈ పూట పండ్లు, పూలు వగైరాలు తెప్పించే జ్ఞప్తిలేదు. ఇంట్లో సెట్టిగారు పంపిన పండ్లుండుట గుర్తించలేకపోయినాను. ఊళ్లో పండ్లు లేవన్నారు. బాదంపప్పు, పూలు తెప్పించినాను.

అంతలో ఇంట్లో పండ్లు 100 ఉండటం తెలిసి తృప్తి చెందితిని. ఇంకా సి.వి.వి. ఫొటో పూజనమేనా అన్న భావమే నాకు అత్యంత దుఃఖకారణమయినది. ఈ విశ్వమునంతను సృష్టించి చిద్విలాసము



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 5

జరుపుతూ వున్న దివ్యశక్తి అగోచరముగానే ఇంకా ఉన్నది గదా అనీ, లోకము దాన్ని తృణీకరించి నిరీశ్వరవాదముతో హింసోద్రేకములతో నాస్తికమై పోతున్నది గదా అనీ, నన్ను నేనే మరుస్తున్నానేమో అనీ చాలా చింత కలుగుతోంది నాకు.

ప్రపంచమంతా ఏదో సృష్టి జరిగిపోతూ ఉన్నది. అసలు దీనికి కర్త ఈశ్వరుడు ఉన్నాడని ఎందుకనుకోవాలని కొంతమంది మాట్లాడడము జరిగింది. దాన్ని గూర్చి మాట్లాడుతూ మొన్న రాత్రి మద్రాసులో రామకోటయ్య గారి కథ వివరింప సాగినాను. ఆ కథ కొంత దూరం చెప్పేటప్పటికే "ఇక ఇప్పుడిది వద్దు ఆగు" అన్నట్టయింది. ట్రీటుమెంట్లు జరుగుచున్న విధమును చూస్తే ఇంత ఆశ్చర్యకరముగా ఉన్నది గదా అని, ఇదంతా ఈశ్వరశక్తే కదా అని తృప్తితోనే ఉన్నాను గాని అయితే ఏమి? సముద్రంలో కొన్ని చెంబులనీళ్లు ముంచెత్తినట్లు ఇది ఏ మూలకు? దీనివల్ల లోకానికంతకూ ఈశ్వరాస్తిక్యం నిరూపితమవునా అనీ నిరుత్సాహం తోచింది. ఈ మాట చెప్పే అప్పటి సంభాషణ ముగించినాను.

పి.యన్. గారింటికి వెళ్ళినప్పుడు ఈశ్వరుడుంటే ఈ కష్టాలన్నీ ఎందుకు కలగాలి? అన్న సంభాషణ వచ్చింది. శ్రీ మాస్టరు గారు రెండు మూడు రోజులకు ఫిజికల్ విడిచిపెడతారనగా శ్రీవారు పి.యన్. వగైరాలతో ఈ విధంగా అన్నారట. "మీకెన్నో యోగసాధనలు, దానికి సంబంధించిన విషయములు వెల్లడించినాను. కాని అందులో ఎక్కడా 'గాడ్' అన్న పదాన్ని ఉపయోగించలేదు. ఇక ముందు మీరు ఆ తత్త్వాన్ని తెలిసికోబోతారు" అన్నారని వారు చెప్పినారు. ఇదివరకింకా "భగవంతుడు ఫారం కాలే"దని అంటున్న వాడనే నేను. శ్రీ సి.వి.వి. వారి ఈ పల్కులను (నేనిది వఱకు

వినలేదు) తెలుసుకొనేటందుకే యిక్కడికి వచ్చినాను కాబోలునని తృప్తి చెందినాను. ఇంతవరకు నేనంటున్నాను. "ఈశ్వరుడు ఇంకా ప్రత్యక్షంగా తెలియరాలేదు. విశ్వానికి సెంటర్ ఫారం ఇంకా కాలేదు. అయి ఉంటే లోకానికి ఈ బాధలన్నీ కలగవు, అదేదయినా ఫారం అయి ఉంటే లోకంలో విప్లవం దౌర్భాగ్యం ఉండరాదు" అని నేనంటూ ఉండేవాణ్ణి. ఈ విషయం మీరెటిగినదే. ఈశ్వరుడనే తత్త్వము ఇక మీద నెలకోవలసిందే కాని యింతవరకే నెలకొన్నదనుకో వీలులేదు. ఈ విషయమే శ్రీవారు వెల్లడించినది. నరసింహం గారు చెప్పిన మాట కదీ అర్థము.

సీసా వగైరాలకు కనుపడిన విషయాలను గూర్చి మాట్లాడినాను. ఆకసమున నక్షత్రమయముగా 47-48 సంఖ్యలమీద రెండు పాదములు కనపడినవి. అంటే 47వ సంవత్సరము తుది పాదము లోను 48 సం॥ ఆదిపాదములో ఒక పాదము ఉండడం చేత ఆ ఆఋ మాసములలోను సి.వి.వి. పాదదర్శనము అని, పాదములు 7-4 మీద ఉండడం చేత మిగిలిన అంకెలు 4-8, 48లో సంపూర్ణ దర్శనమని అర్థము.

ఇంతవరకు ఫారం కాకుండా ట్రిక్‌గా ఉన్న సెంటరు విజిబుల్‌గా, సత్యంగా ఫారం అయి లోకమంతా తెలుసుకొని అర్థం చేసుకోవడం 47-48లోనే - దాని తీరు కడపటి సంఖ్యలు 7-8 కూర్చుకుంటే శ్రీవారి 78వ సంవత్సరం కడపటి నుండి తెలుస్తుందని గోచరమయినది.

నేను ఫీలయిన విషయం ఈశ్వరుడున్నాడని ఏవో వైబ్రేషన్‌ల వల్ల అనుకొంటున్నాను. అందరూ దేవాలయాలలో గర్భాలయాలలో ఉండి లోని విగ్రహాల్ని చూచినట్లే ఇప్పటివరకూ నా అనుభవం



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 6

ఉంది. ఈ పూర్ణిమ నుండి డిసెండింగ్ అయి V గా కావడమునకు నెల దినములు అవుతుంది.

ఈ రోజులలో డీప్ ఫీలింగ్ చాలా తీవ్రంగా కల్గి అమావాస్య నాటికి డిసెండ్ అయి అక్కడ నుండి ఒక్కొక్క ఛాయగా వృద్ధి పొందుతూ తర్వాత అవిట్టము నాటికి ఒకడే కావచ్చు అనేకులు కావచ్చు. పూర్ణచంద్రోదయమును గుర్తింపగల్గుదురనుకొంటాను. 48 నాటికి లోకమంతా గుర్తింపవచ్చును. ఇప్పుడు చెప్పిన విషయాలకు సంబంధించిన ఫీలింగ్సు చాలా తీవ్రంగా ఉన్నవి. ఆ ప్రజ్ఞను పొందినవాని కెపాసిటీకి అడ్డుతగులనదేదీ ఉండరాదు. అది చల్లగా అందరి యిన్నర్లనూ చొచ్చుకొని అందరి దుఃఖాలనూ పోగొట్టునదిగా ఉండగలదు. ఆ పూర్ణచంద్రోదయమును దర్శించిన వానికి ఎటర్నిటి లభించగలదు. వైద్యంలో పూర్ణచంద్రోదయమని ఒక రసాయనౌషధం ఉంది. అది జరామరణములను తొలగిస్తుందని శాస్త్ర ప్రశంస ఉన్నది. అది నిజమో కాదో కాని ఈ పూర్ణచంద్రోదయం అట్టిదే అవుతుంది. నేనీ వ్యూను ఫారం చేసుకొంటున్నాను. ట్రూత్ మాస్టర్‌గారి ఫిగరు ఫారం కూడా లోకము మానవతలోని పవిత్ర దివ్య సంకల్పములన్నీ ఒకటిగా ఫోకస్ అయి సెంటరు స్పేసును అందు ఆ ఫిగర్‌ను ఫారం చేస్తుంది. అదెక్కడ ఉంటుందంటే మానవ హృదయాలలోనే ఆ ఫోకసింగ్‌లో ఎవరు ముందుగా ఆ పాయింటును చూస్తాడో వాడే ముందు స్టాండవుతాడు.

ఆ సెంటర్ ఫిగర్ ఫార్మేషన్ పూర్ణచంద్రోదయము వలె గుండ్రనై అందు సి.వి.వి. లెటర్సు మాస్టరు స్వరూపం దృశ్యమవుతుంది - అని మన యోగ మార్గ నిర్ణయము.

నీవివన్నీ మాట్లాడుతున్నావే యివన్నీ జరుగునా అని అడుగవచ్చు. (గంధి రాజగోపాలాచార్యులు వారికి పూర్వం జరిగిన చర్చ చెప్పినారు.)

కొన్ని చాలా ఖరీదుగల చీట్లపేక ఆట కాగితములలో ఆసు కార్డుల లోపల మరొక పిక్చరు తెలుస్తూ ఉంటుంది. అట్లే ఆ పూర్ణచంద్రోదయమును చూచినవాని ఒడలిలో కూడా మాస్టరు (ఈశ్వర) స్వరూపం దృశ్యమౌతుంది. అది ఫొటో తీసుకొంటే కూడా కనపడుతుంది. కార్డులోని ఆ ఆయిల్ పిక్చర్ వలె కనుపడగలదు. అప్పుడు ఈశ్వరుడు గలడను సత్యమును లోకము ప్రత్యక్షముగా గుర్తించగలదు. మనము చూస్తుండగా ఆ ఆనంద సౌలభ్యమును పొందుదుముగాక! 47లోనే తెలియవలెను. 48 అంతమునకయినా ఆ పిక్చరును చూడవలెను. యిప్పటికి 79 సంవత్సరములు వయసు గడిచినది. అఖండ ప్రయత్నం చేస్తున్నాడు. అయినా యింతమటుకు గంధికే[1] ఎటర్నటీ, అంటే ఈశ్వర దర్శనం, కుదుర్కొన్నట్టు తెలియదం లేదు. ఇక సామాన్యుల మాట చెప్పనేల! ఆ స్పిరిచ్యుయల్ పిక్చరును గంధిలో లోకం గుర్తించవచ్చునేమో! ఈ విశ్వమానవ లోకంలో ఇంకెక్కడైనా ఎవరైనా మహనీయులు గుర్తించవచ్చునేమో! మనమే అన్న మాటేమిటి? శ్రీవారు రహస్యంగా శిష్యులనుగా చేసుకొన్న వారెందఱెందఱెక్కడెక్కడ ఉన్నారో!

నేనెంత ఫీలయినానంటే మదర్ బాపట్లలోనో మద్రాసులోనో ఉండుటకు యత్నిస్తున్నట్లు, ఎవరో వానికి ధనసహాయం చేసేటట్టు విన్నాను. అది అసంభవమనుకొంటాను. వారెవరితో ఏ చోట సర్వసౌభాగ్యములనూ, దివ్యానుభూతులనూ పొంది ఈ యోగమును



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 7

వెలయించిరో అట్టి కుంభకోణములోనే ఉండి లోకమునంతటికినీ దీని మహాత్మ్యమును రేడియేట్ చేయవలెను గానీ మఱో చోట ఆమెగారు ఉండటం జరగదు. దానికి, ఆమెగారి ప్రస్తుత బాపట్ల, మద్రాసు అనుభవములే సాక్షి. ఆమెగారు ముక్కున[2] ఊర్పు ఉన్నంతవరకు శ్రీవారిని ప్రతీక్షిస్తూ కుంభకోణంలోనే ఉండవలెను.

*1) గంధి – మహాత్మాగాంధి 2) ఊర్పు – ఊపిరి*

శ్రీవారి జన్మోత్సవమునకు వారు కుంభకోణమునకే వెళ్లవలెను. మాతృశ్రీ గారి జన్మోత్సవము జరిగిన మద్రాసులో ఉదయం పూటా, వివాహ మహోత్సవము జరిగిన తిరుపతిలో సాయంకాలం పూటా నేనుండడం తటస్థించినది. తిరుపతిలో మనమిప్పుడు కూడి కూర్చుండి ప్రార్థనము జరుపుచున్న చోటనే జరిగినదట మాతృశ్రీ గారి వివాహము.

అటువంటి లోకకల్యాణ స్థలములో శ్రీవారి జన్మదినోత్సవ దిన ప్రార్థనము మనమిప్పుడు జరుపుకొని ధన్యులమయినాము. కుంభకోణం సెంటరు అయితే సర్కంఫరెన్సు లిమిట్ ఇప్పటికి మదరాసు అయితే తిరుపతి కూడా సర్కంఫరెన్సు సర్కిల్ రేఖలోకి వస్తుందనుకొంటాను. కుంభకోణమొక సెంటరు పెట్టుకొని లైను గీస్తే 150 మైళ్లుంటుంది. ఈ స్థలమునకు కొంత మహాత్మ్యమున్నది. మాస్టరుకు ఈ యింటిలోనే వివాహం జరిగింది. మదర్ పుట్టింది మదరాసు. ఈ రెండు చోట్లకు మహాత్మ్యమున్నది. మాస్టరు వర్తిల్లిన సర్వస్థలాలకీ మహాత్మ్యము ఉంటుంది.

నేడు మాస్టరుగారి జన్మనక్షత్రము ధనిష్ఠ. సౌరమాన ప్రకారము కర్కాటక మాసమున అది వచ్చినది. ఈ విషయము పి.ఎన్.గారు

చెప్పేదాకా నాకు తెలియదు. చాంద్రమాన ప్రకారము చూస్తే నిజశ్రావణ పూర్ణిమ జన్మదినమవుతుంది. ఆనాడు సెంటరుకు కుంభకోణమునకు వెళ్లుదునుగాక అనుకొంటున్నాను.

ఫలితమును చూస్తే గదా మనకు తృప్తి కలుగుతుంది. ఇవన్నీ కబుర్లే కదా అనుకొంటూ ఉండగా అప్పుడే తేలుకుట్టి ఏడుస్తూ ఉన్న చిన్న పాపాయిని ఎవరో తీసుకొని వచ్చారు. ఏమైనా బిడ్డకు తినడానికి ఉంటే యిమ్మన్నాను. యింట్లో అవిట్టానికి తరిగిన ఆపిల్ ముక్క ఒకటి యిచ్చారు. వెంటనే పాపాయి నవ్వుతూ వెళ్లింది.

అట్లే మనమందరమూ దుఃఖంలేని స్థితిలోనికి పోగలుగుదుము గాక! మనము నేడు మాస్టరుగారి ప్రసాదముగా ఆపిల్ ముక్కలు వగైరాలను ఆస్వాదించితిమి గదా!

మనము ప్రయత్నమేమీ చేయక ఫలితము జరుగలేదంటే ఎట్లా? మనము ప్రయత్నం చేసి ఫలితాన్ని పొంది, అంటే, ఈశ్వర శక్తిని దర్శించి లోకమునకు చూపవలెను. అప్పటికి గాని లోకం విశ్వసించదు. ఈ జరుగుతూన్న అద్భుత సంఘటనలన్నీ ఆ దివ్యతత్త్వానివే. ఆ తత్వమునే ప్రత్యక్షంగా గుర్తించేటందుకు తగిన యోగ్యత మనకు సీ.వీ.వీ. అనుగ్రహమున లభించుగాక.

– వేటూరి ప్రభాకరశాస్త్రి

ఈ రచన చాలాకాలము క్రింద "శ్రీ ప్రభాకర పరిశోధక మండలి" వారు ప్రకటించిన వాఙ్మయ, యోగ పరిశోధన పత్రిక "మణిమంజరి" నుండి సంగ్రహింపబడినది. అనుమతించిన శ్రీ వేటూరిఆనందమూర్తి గారికి కృతజ్ఞతాభి వందనములు.

– సంపాదకులు



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 8

## మన్నవ హనుమంతరావు గారి యోగానుభూతులు

**(గత సంచిక తరువాత భాగము)**

ఇది యదార్థముగా, జరిగిన సంఘటన. నేను ఒకసారి ఒంగోలు వెళ్లాను. మాస్టరు గారు కోర్టు వద్ద కనిపించారు. నమస్కరించాను. ఆ రోజులలో వారు బాపట్లలో ఉండేవారు. అయ్యా! మీరు బాపట్ల నుండి ఒంగోలు ఎప్పుడు వచ్చారు? ఇక్కడ ఎన్ని రోజులుంటారు? అని అడిగాను. యం.యన్.గారు నవ్వి, ఇదేమి ప్రశ్న. నేను బాపట్లలో ఉన్నా ఇక్కడకు రావాలంటే ఒక్క క్షణం పట్టదు అన్నారు. అసలు వారు ఆ రోజు బాపట్లలోనే ఉన్నారు. ఒంగోలు రాలేదు. కాని నాకు కనిపించారు.

14

21-10-77 తేదీన నేను మన్నవ హనుమంతరావు గారిని కలిశాను. వారు మదరాసు నుండి మీడియం, శంకరయ్యర్‌గారు వ్రాసిన లెటరు చూపించారు. అందలి విషయమేమనగా "మాస్టర్ సి.వి.వి. గారు నాకు ఒక ముఖ్యమైన పనిని వప్పచెప్పినారని నా నమ్మకము. ఆ పని పూర్తి చేయాలని నా సంకల్పము. అందుకు గాను మద్రాసులో ఒక యోగాశ్రమము స్థాపించతలచాను. ఇప్పుడు జరుగుచున్నదేమంటే, కుంభకోణంలోను, గుంటూరులోను, తిరుపతిలోను కొన్ని యోగసాధక బృందాలు, అజ్ఞానముతో వారి ఇష్టానుసారముగా యోగం చేస్తున్నారు. యోగాన్ని గురించి మాట్లాడుచున్నారు. అది సరికాదు. మాస్టర్‌గారు వారి వాగ్దానాన్ని తప్పక నెరవేరుస్తారు. యోగం త్వరలోనే, బహుశా 1982లోనే

సిద్ధిస్తుంది. ఈ ఆశ్రమము ద్వారా యోగాన్ని ఉన్నదున్నట్లు, సాధకులకు, తెలియచేయాలి. యోగాశ్రమ స్థాపనకు డబ్బు కావాలి. యోగ స్కూలు కొరకు విరాళాలు సేకరించి పంపవలసినది.

ఆ లేఖను వారు ఆ మరునాడు విజయవాడలోని కవులూరి సీతారామయ్య గారికి పంపటం జరిగింది.

15

ఈ నెల 10వ తేదీ నుండి (10-10-77) నుండి మూర్ఛలు తరచు వస్తున్నవి. మూడు రోజులయితే వరుసగా వచ్చినవి. ఆ మరునాటి నుండి ఒక కొత్త రకం వర్కింగ్ ప్రారంభమయింది. 10 నెలల నుండి మాస్టర్‌గారి నామాక్షరములు (సి.వి.వి.) కళ్లముందు కనబడుచుండేవి. ఇప్పుడది ఆగిపోయింది. ఇప్పటి వర్కింగ్ ఏమిటంటే, నాకు తారసపడిన ప్రతివ్యక్తి ముఖము, సి.వి.వి.గారి ముఖంలాగా కనబడుచున్నది. విషన్స్‌లో మాస్టర్ సి.వి.వి.గారి రూపము తేజస్సుతో విరాజిల్లుతూ కనబడుచున్నది. అది కాంతి శరీరము కాక కొంతవరకు ఘనస్వరూపంగా (solid form) ఉంటున్నది. ఒకసారి ఆ రూపము కళ్లు ఆర్పటం జరిగింది. ఎంత విచిత్రము! అప్పుడప్పుడు, ఈ రూపము బాహ్యంలోకాక, వారి ఫొటోలో నుండి, ముందుకు వచ్చినట్లు కనబడుచున్నది.

16

31-12-77 : రెండు రోజులక్రిందట విజన్‌లో జీసస్ క్రైస్ట్ దర్శనమయింది. ఆయన నోటిగుండా, ఎలక్ట్రిక్ స్పార్క్, కిరణము లలాగా 6-10 అడుగుల వరకు ప్రసరిస్తూ, ఆ తరువాత వెనుకకు తిరిగి వారి నోటిలోనికి పోవుచున్నవి.



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 9

17

19-2-78 : నాడు వారు చెప్పిన అనుభవము.

1) పూర్ణ జాగ్రతావస్థలో, ఎదుట 'సి' అనే అక్షరము, దానిలో మాస్టర్ గారి రూపము - ఈ దృశ్యము వెనుక వెలుగుచున్న కొవ్వువత్తులు కనబడుచున్నవి.

2) పగలు కాని రాత్రి కాని రేడియం లాంటి కాంతి దానిలో నుండి లైట్ గ్రీన్ (తేలికయిన ఆకుపచ్చ రంగు) కాంతితో నెట్‌వర్క్ ........ ఇలా వలలాగా కనబడుచున్నది.

3) రాత్రిళ్లు నిద్రపట్టదు. ఐనా కళ్లు మూసుకొని పడుకుంటున్నాను అనేక దృశ్యాలు కంటి ముందు కనబడుచున్నవి. సినిమా హాలులాగా ఒక పెద్ద హాలు అనేక యోగ సాధకులు బారులు తీరి కూర్చొన్నారు. ముందు వరుసలో శరీరం చాలించిన యోగమిత్రులు, బ్రహ్మాండం కుటుంబరావు, లావు అంకమ్మ, ఇంకా అనేకమంది ఉన్నారు. వారితో నేను మాట్లాడటం, కరచాలనం చేయటం జరిగింది. ఆ హాలులో స్టేజి దగ్గర పెద్ద తెర. ఆ తెరపై రంగురంగుల దృశ్యములు కనబడ్డవి. ఉదాహరణకు - ఆకాశంలో ఒక పెద్ద గోబు. ఆ గోళము చుట్టూ ఆకుపచ్చ రేడియం కాంతి. ఈ కాంతి భూగోళము లోనికి చొచ్చుకొని పోవుచున్నది.

4) మాస్టర్ గారి ఫొటో వైపు చూస్తే ఆ ఫొటోలో నుండి క్షణకాలంలో మాస్టర్‌గారి రూపము ఫొటో ముందు కనబడుచున్నది. ఆ రూపము స్థూలం కాదు. ఒక రకమైన నీడలాంటి పదార్థముతో తయారైన రూపము అయినా అది మాస్టర్ గారి రూపమని సులభంగా గుర్తుపట్టే విధంగా ఉన్నది.

5) నా శరీరమంతా ఒక విధమైన ఆకుపచ్చ రేడియం కాంతితో తయారయినట్లు కనబడుచున్నది.

6) పూర్తి జాగ్రతావస్థలో భౌతిక దృష్టికి అనేక భౌగోళిక దృశ్యాలు కనబడుచున్నవి. అనేక దేశాల భౌతిక రూపములు, పర్వతములు, విశ్వము, ఆకాశము, నక్షత్రాలు, గ్రహాలు మొదలగునవి. ఈ దృశ్యాలు ఒక్కొక్కగాసారి, కళ్లు తెరచియున్నపుడు ఒక్కొక్కసారి కళ్లు మూసికొని యున్నప్పుడు కనబడుచున్నవి.

18

ఇటీవలి నా అనుభవాలు ఇట్లున్నవి.

1) ఇదివరలో మాదిరిగా ఆకాశంలో సి. అనే అక్షరం దానిలో మాస్టర్‌గారి రూపము, రేడియం వెదజల్లు కాంతిలో విరాజిల్లుచున్నది. ఒక్కొక్కసారి ఈ రూపం నీటి అలలచే ఏర్పడినట్లు ఉంటున్నది.

2) 11-4-78 మాస్టర్‌గారి దర్శనము నిరంతరము జరుగుచున్నది. ఇంకొక విశేషమేమంటే, ఆ రూపము ప్రక్కనే మాస్టర్ యం.యన్.గారి రూపము కూడ అదే కాంతితో మొదటిసారి కనబడింది.

3) ఎప్పుడో 20 సంవత్సరముల క్రింద శరీరము చాలించిన మీడియం వెలగపూడి సుబ్బారావుగారు, పూర్ణ జాగ్రతావస్థలో విషన్‌లో కనబడ్డారు.

27-7-78 : 24 గంటలు 'సి' అనే అక్షరము దానిలో మాస్టర్‌గారి రూపము కనబడుచున్నది. నాలుగు రోజుల క్రిందట వచ్చిన విజన్‌లో, గదికప్పు పూర్తిగా మాయమై, గది చుట్టు ఒక తోకచుక్క బ్రహ్మాండమైన వెలుగుతో ప్రదక్షిణము చేస్తున్నది. అదే



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 10

రోజున మరియొక దృశ్యము. ఒక గాసియస్ రూపము కనబడింది. కాని అది ఎవరిదో గుర్తుపట్టటానికి వీలుగా లేదు.

20

12-5-79 : ఈ రోజు మాస్టర్‌గారు నిర్యాణము చెందిన రోజు. హనుమంతరావు గారింటికి వెళ్లి ప్రాక్టీస్ చేసుకొన్నాను. వారు చెప్పిన అనుభవము.

నేను 1927 ఆగస్టులో యోగంలో చేరాను. ఒకసారి మీడియం నారాయణ అయ్యర్‌గారు మాస్టర్ సి.వి.వి.గారి ఫొటోలు కొన్ని ఒంగోలు పంపినారు. అందరు సాధకులు ఎగబడి ఎవరికిష్టము వచ్చిన ఫొటో వారు తీసికొన్నారు. నేను సైలెంటుగా చూస్తున్నాను. చివరగా ఒకే ఒక్క ఫొటో మిగిలింది. యం.యన్‌గారు నన్ను పిలచి, ఆ ఫొటోను తన హృదయానికి హత్తుకొని, ఒక క్షణం కళ్లు మూసుకొని ఆ తరువాత నాకిచ్చారు. ఆ ఫొటో నేను తీసికొంటున్నప్పుడు బ్రహ్మాండమైన ఎనర్జి (శక్తి) నాలోనికి ప్రవేశించింది."

21

ఒకసారి నేను హనుమంతరావు గారింటికి ప్రాక్టీస్ చేసుకోవటానికి వెళ్లాను. వారు మీడియం శంకరయ్యర్ గారు వారికి వ్రాసిన లెటర్ నాకు చూపించారు. దానిలోని విశేషాలు ఇలా ఉన్నవి. "1-3-80 చాలా ముఖ్యమైన రోజు. ఆ రోజు "మహా మకర" బహుశా మన యోగ వర్కింగ్ ఆ రోజు నుండి ఊపందుకుంటుంది. బాగా డెవలప్ అయిన సాధకులు, ఆ రోజు అనేక దివ్యానుభూతులు పొందగలరు."

సమాప్తము

# చిత్రలేఖనము

మాస్టర్ సి.వి.వి. నమస్కారమ్

యోగ సాధకులందరికి నమస్కారములు. మిత్రులారా! ఇటీవల వివిధ భంగిమలలో ఉన్న మాస్టర్‌గారి ఫోటోలను చూడగలిగే అదృష్టం లభించినది. వానిలో మాస్టర్‌గారి బస్ట్ ఫోటో నన్ను బాగా ఆకర్షించింది. నేను సహజముగా చిత్రకళ యందు అభిమానము కలిగి యుండి, కొంతవరకు ఆ కళ యందు అనుభవం గడించి ఉన్నందు వలన మాస్టర్‌గారి ఆ ఫోటోను చిత్రీకరించ వలెనన్న గాఢ సంకల్పము తీవ్రమైనది. ఒక శుభముహూర్తమున మాస్టర్‌గారి సంకల్పము - వారి అనుగ్రహము తోడుగాగా ఉత్సాహముతో పని ప్రారంభించినాను. సుమారు 4-5 నెలలు అహర్నిషాములు శ్రీవారిని తలచుకుంటు పని పూర్తి చేసినాను. పని పూర్తి అయిన తరువాత నా శ్రమ ఫలించినదని సంతోషపడ్డాను. మాస్టర్‌గారు స్వయముగా నా ఎదుట నిలచిన - అనుభూతి పొందినాను. ఆ తరువాత మాస్టర్‌గారి ఎంబ్లమ్ (సింబల్) కూడ వేయవలెనని సంకల్పం కలిగింది. ఒక ప్రత్యేకమైన సైజ్‌కు డిజైన్ చేసి దానిని గూడ జయప్రదముగా ముగించినాను. ఈ రెంటిని యోగమిత్రులకు, పెద్దలకు చూపించగా వారు మాస్టర్ గారి రూపము యధాతథంగా రూపుదిద్దుకుందని, మాస్టర్‌గారి ఆశీస్సుల వలననే నీవు ఈ పని సాధించగలిగావని చెప్పినారు.

కరుణామయుడైన మాస్టర్‌గారి ప్రేరణ వలన రూపుదిద్దుకున్న ఈ రెండు చిత్రముల ప్రతి రూపములు అన్ని యోగ కేంద్రములలోను - సాధకుల వద్దను ఉంటే! మాస్టర్‌గారి అనుగ్రహము వారికి గూడ లభించగలదని నాకు తోచినది. మొదట డిజైన్ చేసిన పెయింటింగ్స్



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 11

ఆధారంగా డిజిటల్ పద్ధతి ద్వారా, వేరువేరు పద్ధతి ద్వారా వేరు వేరు సైజ్‌లలో కోరిన వారికి అందించవలెనని నా సంకల్పము. ప్రస్తుతానికి పిడుగురాళ్ల యోగ స్కూలు, కుంభకోణం యోగ స్కూలుకి పెద్ద సైజ్ పెయింటింగ్ కాపీలు తయారు చేసి ఇచ్చినాను. నేను డిజైన్ చేసిన నమూనాను ఈ వ్యాసంతో పాటు మన యోగ జనరల్ ద్వారా సాధకులందరికి తెలియజేయుచున్నాను. ఈ నమూనా చిత్రములను నేను డిజైన్ చేసినవి 5 చిత్రములున్నవి. మాస్టర్‌గారి ఫోటోగాని, ఎంబ్లమ్ గాని, ఎంబ్లమ్స్ అనుబంధంగా ఇంకొన్ని నమూనాలు గలవు. కావలసిన వారు ఈ క్రింది యోగ కేంద్రములను, అడ్రస్సును సంప్రదించగలరు.

1. శ్రీ సి.రామచంద్రప్ప
   డో.నెం. 6/193, కళ్యాణదుర్గం రోడ్,
   అనంతపురం - 515 004.
   ఫోన్ : 08554 - 270004
2. శ్రీ వి. నరసింహాచారి
   ఇ.నెం. 5-3-321/1, రోడ్ నెం. 6,
   వెంకటరావునగర్,
   కూకట్‌పల్లి - 72,
   హైద్రాబాద్ - 500 072.
   ఫోన్ : 040-23161563

వద్ద లభించును. ఈ పెయింటింగ్స్ యొక్క ప్రతి రూపముల యొక్క ధరలు సరసముగా, లాభాపేక్ష లేకుండా నిర్ణయింపబడినది. వీని అమ్మకం వలన వచ్చు ఆదాయం యోగా స్కూల్ కుంభకోణం - యోగా స్కూల్, పిడుగురాళ్ళ యోగ స్కూల్ యొక్క డెవలప్‌మెంట్

నిధికి జమ చేయబడును. ఈ అవకాశము సాధకులు, యోగ కేంద్ర నిర్వాహకులు ఉపయోగించుకొని మాస్టర్‌గారి దయకు పాత్రులగుదురు గాక!!! చివరగా ఒక మనవి కేవలం ప్రేయర్ రూంలలో, సెంటర్లలోను మాస్టర్ గారి ఫొటోలను ఎంబ్లమ్స్ ప్రేయర్ హాల్ – ప్రేయర్ గదులలో మాత్రమే ఉపయోగించుకొనవలసినదిగా అర్థిస్తున్నాను. మరే ఇతర విధముగా అంటే బాడ్జిలు – వ్యాపార ప్రకటనలు మొదలైనవిగా ఉపయోగించరాదు. ఇట్లు మాస్టర్‌గారి సేవలో సాధకుల విధేయుడు.

**– వనపర్తి నరసింహాచారి**

ఇ.నెం.5-3-321/1, రోడ్ నెం.6,

వెంకటరావు నగర్, కూకట్‌పల్లి – 72.

హైద్రాబాదు – 500 072. ఎ.పి.

ఫోన్ : 040-23161563

















C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 12

## PRACTICE

By **J. Narayana Murthy**

(Contd. from 5 - 06)

**General Practice :**

In the planetory system the sun is surrounded by 7 planets. Each planet is again surrounded by sub planets. All the planets, sub planets and sun are rotating around their own axis and revolving around the sun. While revolving or rotating the axis of the planet makes 360 degrees. In the course of revolving and rotating the axis of the planet and sun in two times thus come in co-axial and two times perpendicular.

If we see from earth planet while earth rotating in one degree arround the sun in one day because of its rotation it makes 360 degree and the sun and the earth will have the axis position as in figure.




At the time of general practice the earth will receive prana from the sun the main source of the sun tyre. Whenever a system's axis come coaxial

in course of rotation and revolution in co-axial then the force from the higher potential to the lower potential flow depending upon the resistance of the media. By practice we must become mediums of the flow by autonomy our system through the utilisation of the incoming force for cleancing up of the system by focussing the force at the required place.

Our line of yoga practice is for three programmes.

1. Fit uping of the cosmos or universe extension upto the zenith. It should be made olidere i.e., permeable media. Every planet made to co-operate to focus inward seven levels through their coscience.

2. The individual should be made independent of the cosmic life forces that are existed from the onset of the Dhathukala.

3. The individual life force must be made to link with the unlimited plenty prana activity of its source so that it can be oxydeared or penetrated to any universe with the required grade of life force.

The first programme is completed by Master C.V.V. and he has given the process for the other two programmes which are to be worked out by individual life forces. The given vivid and elaborate



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 13

programme of practice is to be followed by all the sadhakas.

For this he has given process and practice procedure.

Process : "Master C.V.V. Namaskaram"

"Master's adjustment."

Vol. - I : "Ring spring latent division decrease dimension point productions, process working programme type process off throws."

Any name in our system is called dip. Dip is the programme of work to be done in the inner sky or inner body and will form ring like spring of latent division. This should be decreased or diminished to a point through process working i.e. after uttering the name we must do the process also. This process will work out the Dip (the name) and make it to point and throws the point. That is working of the name. Our system is having innumerable such forces of cosmic nature as a complexity and condensed in the system. So for cleancing of the sky of our picture or system we must do all the courses adjustments and regulations prescribed for the purpose.

# APPEAL

## CORPUS FUND FOR YOGA JOURNAL

### యోగా జర్నలు మూలనిధికి విరాళములకై విజ్ఞప్తి

యోగా జర్నలు మనుగడకు మూలనిధికై విరాళములను అభ్యర్థించు విషయము మీరెరుగనిది కాదు. ఇంతవరకు విరాళములిచ్చిన దాతల వివరములు ఈ విధముగా నున్నవి. ఈ విరాళముల నెలసరి ఆదాయముతో జర్నలు ప్రచురణ కొనసాగించవలెనని సంకల్పము. జర్నలు ప్రచురణ ఆగిన మీరిచ్చిన విరాళము తిరిగి మీకు ఇవ్వబడును. ఎవరు మీకు తిరిగి ఆ ధనమును చెల్లించగలరో తెలియచేస్తూ మీకు విరాళము రశీదు తరువాత పంపబడును. మీ అందరి సహకారముతో మా లక్ష్యమును నెరవేర్చమని మాస్టరు గారిని ప్రార్థిస్తున్నాము.

1. Miss V. Vimala, Hyderabad, రూ. 400-00
2. Miss Dr. Kalyani, Vijayawada, రూ. 1,116-00
3. Sri P.V.D. Guptha, Guntur, రూ. 20,000-00
4. Sri Aki Ramakrishnaiah, Piduguralla, రూ. 1,000-00
5. Sri K. Rangacharyulu, Guntur, రూ. 5,000-00
6. Smt. A. Umasumedha, Hyderabad, రూ. 1,116-00



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 14

7. Sri Ch. Satyanarayana, Khammam, రూ. 1,000-00
8. Sri P. Bhavannarayana, Khammam, రూ. 500-00
9. Sri S. Kalavardhan, Guntur, రూ. 5,000-00
10. Sri P. Subha Rao, Kavali, రూ. 1,000-00
11. Sri D. Srinivasa Rao and Friends, C/o. R.K. Murthy, Hyderabad, రూ. 3,000-00
12. Sri P. Sudarshana Reddy, Hyderabad, రూ. 500-00
13. Sri N. Hanumantha Rao, Hyderabad, రూ. 1,116-00
14. Sri Challapalli Srinivasa Rao, Guntur, రూ. 500-00
15. Sri K.V. Sambaiah, Guntur, రూ. 500-00
16. Sri K. Balasubramanyam, Vijayawada, రూ. 1,000-00
17. Sri R. Sambasiva Rao, Vijayawada, రూ. 1,000-00
18. Smt. K. Parvathi, W/o. K.L.Reddy, Vijayawada, రూ. 1,010-00

19. Sri S.V. Subbaiah, Guntur, రూ. 5,000-00
20. Sri V. Chandramouleswara Rao, Khammam, రూ. 1,000-00
21. Sri P. Durga Prasad, Jujhavaram, రూ. 3,000-00
22. Sri P.V. Narasimha Rao, Guntur, రూ. 500-00
23. Sri D. Nageswara Rao, Hyderabad. C/o. Sri P.V. Narasimha Rao, Guntur, రూ. 500-00
24. Sri G.V.S. Reddy, S/o. G.V.Reddy, VJA, రూ. 5,000-00
25. Smt. D. Sundaramma, Guntur, రూ. 400-00
26. Sri P.Kedareswara Rao, Guntur, రూ. 2,500-00
27. కొందరు అజ్ఞాత యోగమిత్రులు, రూ. 48,804-00
28. Sri J. Narayana Murthy, Piduguralla, రూ. 5000-00
29. Smt. M. Lakshmi, Hyderabad, రూ. 1,000-00
30. శ్రీమతి చల్లపల్లి లలిత, W/o. సి.యస్.యన్.మూర్తి, పండరిపురం, గుంటూరు. రూ. 2,000-00
31. Y.Anand, New Delhi. Rs.500-00.



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 15

32. N. Vijaya Kumar, Tenali. Rs. 1,116-00
33. A.A.Rama Sarma, Narasaraopet. Rs. 500-00
34. M. Venkateswara Rao, Narasaraopet. Rs.500-00
35. K. Narasimhachary, Secunderabad. Rs.1,150-00

## LIST OF REGULAR SUBSCRIBERS

1. Sri M.Mallaiah, Ananthapuram.
2. Sri V.Subhaiah, Guntur.
3. Sri P. Srinivas, Guntur.
4. Smt. G.Vijayalakshmi, Thirupathy
5. Sri A. Hanumantha Rao, Rajahmundry
6. Sri P.Bhavannarayana, Khammam
7. Sri M.Niranjan, Secunderabad
8. Sri K. Narasimhachary, Secunderabad.
9. Sri M. Parankusachary, Secunderabad
10. Sri M.V.Ramanaswamy, Secunderabad
11. Sri Damodaraswamy, Secunderabad
12. Sri K.S.Sastry, Chennai
13. Sri Y.K. Brahmanandam, Hyderabad
14. Sri Shaik Rahim, Macherla

15. Sri Mucherla Venkateswarlu, Piduguralla
16. Sri Kolisetty Lakshmi Narasimha Rao, Piduguralla
17. Sri T.Kotireddy, Piduguralla
18. Sri P. Ramakoteswara Rao, Piduguralla
19. Sri Vankayala Satyaranayana, Piduguralla
20. Sri P.V.Sastrulu, Piduguralla
21. Sri Vemula Nageswara Rao, Piduguralla
22. Sri Yekkala Subbarao, Piduguralla
23. Sri Nangipati Venkat Reddy, Piduguralla
24. Sri J.Sandeep, Hyderabad.

## యోగ సమావేశములు

**"మాస్టర్ సి.వి.వి. యోగ ఫ్రెండ్స్ సొసైటి, గుంటూరు సెంటర్"**

ది.21-3-07 ఈక్వినాక్స్ సందర్భముగా కావటి శంకరరావు గారి కళ్యాణ మండపంలో ఉదయం 6 గం॥ నుండి సాయంత్రం 7 గం॥ల వరకు సుమారు వందమంది యోగ సాధకులు పాల్గొన్నారు. ఒలిడియర్ 1 నుండి 9, ఎర్త్ మౌల్డింగ్ ప్రిన్స్‌పుల్స్, ఈక్వినాక్స్ కోర్సు, న్యూ మోడల్ పిట్యూటరి రెగ్యులేషన్స్, ఉదయం, సాయంత్రం 6 గం॥ ప్రాక్టీస్, మధ్యాహ్నం మెరిడియన్ జయప్రదంగా జరుపుకొన్నాము. ఉదయం, సాయంత్రం టిఫిన్, మధ్యాహ్నం



C.V.V. (May).p65 Shreesai Graphics First Proof 16

భోజనం ఏర్పాటు చేసాము. సాయంత్రం 7 గం॥లకు కావటి శంకరరావు గారికి (కళ్యాణ మండపం ఓనర్) పెద్ద సైజు మాస్టర్ గారి ఫోటో ఒకటి బహూకరించినాము. దానిని వారు కళ్యాణ మండపంలో వుంచుటకు నిర్ణయించినారు.

మాస్టర్ గారి సేవలో..

ఎం.ఎస్. రామమోహనరావు

**మాస్టర్ సి.వి.వి. యోగ సెంటర్, జ్యోతినగర్, ఎన్.టి.పి.సి.**

పై యోగ కేంద్రము వారు ది. 21-3-2007 తేదీన ఈక్వినాక్స్ సందర్భముగా యోగ సమావేశము జరుపుకొన్నారు. ఉదయం ఆరు గంటల నుండి రాత్రి ఎనిమిది గంటల వరకు ప్రార్థనలు జరిగినవి. జనరలు ప్రేయర్లు, మెరిడియన్ ప్రేయరు కాక రెండు వందల సార్లు ఒలిడియర్ రెగ్యులేషను మూడవ నామమును మరియు ఎర్తు మౌల్డింగు ప్రిన్సిపుల్స్ ప్రాక్టీసు చేసినట్లు సెంటరు నిర్వాహకులు శ్రీ ఎం.రాజారావుగారు తెలియచేసియున్నారు.

**యోగ స్కూలు పిడుగురాళ్ళ**

ఈక్వినాక్స్ (Equinox) మరియు పిడుగురాళ్ళ యోగ స్కూలు 69వ వార్షికోత్సవములను పురస్కరించుకొని యోగ సమావేశము జరిగినది. మాస్టర్లు ఎడ్జెస్టుమెంట్సు, ఎర్తు మౌల్డింగ్ ప్రిన్సుపుల్స్, ఆరోగ్య ప్రార్థనలతో సమావేశమును శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి గారు నిర్వహించినారు.